# ADIKAVI NANNAYA UNIVERSITY
RAJAMAHENDRAVARAM



## National Webinar on

# Impact of Government's Innovative and Pathbreaking Policies of Education in Andhra Pradesh

Dt.08-07-2020 03:00 PM - 05:00 PM

Cheif Guest & Key Note

**Prof. K Hemachandra Reddy**
Chairman
Andhra Pradesh State Council of Higher Education

Cheif Patron

**Prof. M Jagannadha Rao**
Vice-Chancellor Adikavi Nannaya University
Rajamahendravaram, AP, INDIA

Patron

**Prof. B Ganga Rao**
Registrar Adikavi Nannaya University
Rajamahendravaram, AP, INDIA

Guests & Invities

**Sri. Ramu Surya Rao**
MLC
Andhra Pradesh, INDIA

**Sri. S Abraham**
DEO
East Godavari, Andhra Pradesh, INDIA

**Dr. S Prabhakar**
Principal MVN, JS & RVR Malkipuram
Andhra Pradesh, INDIA

**Smt. C V Renuka**
DEO
West Godavari, Andhra Pradesh, INDIA

Co-Convenor

**P Anand**
PRO, Media Cell
AKNU, AP, INDIA

Convenor

**Dr. M Kamala Kumari**
Dean CDC
AKNU, AP, INDIA

Online Live Session, E-Certificate will be issued

**For Details:** pro@aknu.edu.in

# ఆదికవి నన్నయ యూనివర్సిటీ – రాజమహేంద్రవరం

**సంక్షిప్త నివేదిక**

## నేషనల్ వెబినార్


**వై.ఎస్.ఆర్ 71వ జయంతి సందర్భంగా...**

## “ఇంపాక్ట్ ఆఫ్ గవర్నమెంట్'స్ ఇన్నోవేషన్ అండ్ పాత్ బ్రేకింగ్ పాలసీస్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్ ఆంధ్రప్రదేశ్”

**తేది :- 08-07-2020 & సమయం :- మధ్యాహ్నం 03.00 నుండి 05.00**

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ది. 08.07.2020 మధ్యాహ్నం 03 గంటల నుండి సాయంత్రం 05 గంటల వరకు వై.ఎస్.ఆర్ 71వ జయంతిని పురస్కరించుకొని నేషనల్ వెబినార్ నిర్వహించారు . "ఇంపాక్ట్ ఆఫ్ గవర్నమెంట్'స్ ఇన్నోవేషన్ అండ్ పాత్ బ్రేకింగ్ పాలసీస్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్ ఆంధ్రప్రదేశ్" అనే అంశంపై జరిగిన జాతీయ వెబినార్ కు భారతదేశంలో నుండి 1774 మంది అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేయించుకొని దీనిలో పాల్గొన్నారు. యూనివర్సిటీ కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ డా .ఎం.కమలకుమారి కన్వీనార్ గా , యూనివర్సిటీ పీఆర్వో పి .ఆనంద్ కో.కన్వీనార్ గా వ్యవహరించిన ఈ వెబినార్ కు ముఖ్య అతిథిగా యాప్సీ చైర్మన్ ఆచార్య కె .హేమచంద్రరెడ్డి హాజరై ప్రసంగించారు . దీనిలో ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మరియు కళాశాలలో చేరే విద్యార్థుల సంఖ్యను పెంచెందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు . వినూత్నమైన మార్పుతో విద్య వ్యవస్థలో నూతన ఆవిష్కరణలు తీసుకురాబోతున్నామని చెప్పారు . ఆధునాత సాంకేతిక పరిజ్ఞనాలతో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని తెలిపారు. రూ.10వేల కోట్లు రూపాయల నిధులను ఉన్నత విద్య కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తుందని చెప్పారు. ఆన్ లైన్ ఎడ్యుకేషన్ కు ప్రభుత్వం పెద్దపీఠ వేస్తుందని మారుమూల ప్రాంతాలకు కూడా విద్యను అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేసారు . చక్కని జాతీయ వెబినార్ నిర్వహించిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ నిర్వహకులను , వీసీ ని చైర్మన్ అభినందించా రు. తరువాత వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ వై .ఎస్.రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఫీజురియింబర్సమెంట్ పేద విద్యార్థులకు ఒక వరమని అన్నారు . పేదవారు ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ఎంతో ఉపయోగపడ్డాయని తెలిపారు. రాజశేఖరరెడ్డి ప్రారంభించిన పథకాలను వై.ఎస్.జగన్ మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్తున్నా చెప్పారు . విద్యలో సంక్షేమ పథకాలు, ఆంగ్ల మీడియం బోధన, పూర్తి ఫీజు రియింబర్స్మెంట్ నేరుగా తల్లిదండ్రులకే చేరడం వంటి అనేక నూతన ఆవిష్కరణలతో ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తున్నారని తె లియజేసారు. రిజిష్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు , ఎమ్మెల్సీ రాము సూర్యరావు, డా.ఆర్.డేవిడ్ కుమార్, సిస్టర్ మరియత డి .మెల్లో, మీనాక్షి కోళ్ళ, డా.ఎస్.ప్రభాకర్, పశ్చిమ గోదావరి జిల్లా డీఈఓ సి .వి.రేణుక, తూర్పు డీఈఓ ఎస్ .అబ్రహాం, డా.సుగుణ నల్లమల్లి జి .నారాయణ రావు, ఎం.చక్రం లు ఉపన్యాసాలు అందించారు . ఈ కార్యక్రమంలో కన్వీనార్ యూనివర్సిటీ కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ డా .ఎం.కమలకుమారి, కో.కన్వీనార్ పీఆర్వో పి .ఆనంద్, ఈసీ మెంబర్లు ఆచార్య కొట్టి శ్రీరమేష్ , డా.బి.జగన్మోహనరెడ్డి, డా.అశోక్, డా.సుజాత, కళాశాల ప్రిన్సిపాల్స్ , అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వెబినార్ కి విశేష ఆధరణ వచ్చింది. 1774 మంది అధ్యాపకులు, అధికారులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. వందలాది మంది యూట్యూబ్ లైవ్ ను వీక్షించారు.



వెబినార్ లో పాల్గొనే విధానం:-

- ఆహ్వాన పత్రికలో సూచించిన లింకును లేదా ఈ క్రింద సూచించిన లింకును క్లిక్ చేస్తే గూగుల్ ఫారం ఓపెస్ అవుతుంది. దానిలో ఉచితంగా రిజిస్ట్రేషస్ చేయించుకోండి.

  https://forms.gle/YRpXHfm2oUZZrKU96

- మీ సెల్ ఫోస్ లో జూమ్ యాప్ ఇస్.స్టాల్ చేసుకోండి.
- నేషనల్ వెబినార్ కార్యక్రమానికి ముందుగా మీ మెయిల్ కు లింక్ వస్తుంది. ఆ లింక్ ద్వారా కార్యక్రమంలో పాల్గొనండి.
- రిజిస్ట్రేషస్ చేయించుకొని వెబినార్ లో పాల్గొన్న అభ్యర్థులకు ఫీడ్.బెక్ ఫారం వస్తుంది. దానిని పూర్తి చేస్తే విశ్వవిద్యాలయం తరుపున నేషనల్ వెబినార్ ఈ-సర్టిఫికెట్ మీకు అందుతుంది.

- ఫీడ్ బ్యాక్

  https://forms.gle/7zTfGCUNFtARFCks7



https://youtu.be/9l5ssC1Wwpw

- **యూట్యూబ్ లైవ్ వీక్షించండి.**
- **వై.ఎస్.ఆర్ 71వ జయంతి సందర్భంగా … "ఇంపాక్ట్ ఆఫ్ గవర్నమెంట్'స్ ఇన్నోవేషస్ అండ్ పాత్ బ్రేకింగ్ పాలసీస్ ఆఫ్ ఎడ్యుకేషస్ ఇస్ ఆంధ్రప్రదేశ్ " అనే అంశంపై జరిగిన నేషనల్ వెబినార్ ను లైవ్ టెలికాస్ట్ చేసాము. వివరాలను ఈ లింక్ ద్వారా వీక్షించండి.**

## వెబినార్ పేపర్ క్లిప్పింగ్స్:-

# పేదలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఒక వరం

- 'నన్నయ' వీసీ జగన్నాథరావు
- వర్సిటీలో 'విద్యా పథకాల అమలు'పై నేషనల్ వెబినార్

**రాజానగరం:** ఉన్నత విద్య కొందరికే కాదు అందరికీ లభించాలనే ఉద్దేశంతో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఫీజురీయింబర్స్‌మెంట్ పథకం పేద విద్యార్థులకు ఒక వరంగా మారిందని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. ఈ పథకం వల్ల ఎన్నో పేద కుటుంబాల్లో వెలుగులు వచ్చాయన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి 71వ జయంతి సందర్భంగా ఆదికవి నన్నయ యూనివర్సిటీలో 'ఇంపాక్ట్ ఆఫ్ గవర్నమెంట్స్ ఇన్నోవేషన్ అండ్ పాత్ బ్రేకింగ్ పాలసీస్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్ ఆంధ్రప్రదేశ్' (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యా పథకాల అమలు – వాటి ప్రభావం ) అనే అంశంపై బుధవారం మధ్యాహ్నం నేషనల్



నేషనల్ వెబినార్‌లో మాట్లాడుతున్న 'నన్నయ' వీసీ జగన్నాథరావు

వెబినార్ నిర్వహించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 1774 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకుని, వెబినార్‌లో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రరెడ్డి పాల్గొనగా, వీసీ ప్రారంభోపన్యాసం చేశారు. రాష్ట్రంలో అవకాశాలు అందరికీ లభించాలనే ఆశయంతో వైఎస్సార్ ప్రారంభించిన ఫీజురీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఆయన తనయుడు సీఎం జగన్ మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నారన్నారు. విద్యా విధానాల్లో మార్పులు తీసుకువస్తూ, పలు సంక్షేమ పథకాలు కూడా అమలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ రాము సూర్యరావు మాట్లాడుతూ విద్యాపరంగా అభివృద్ధిని సాధించిన నాడే రాష్ట్రం, తద్వారా దేశం కూడా ప్రగతిని సాధిస్తుందన్నారు. ఈ విధంగా విద్యారంగాన్ని పాలకులు అభివృద్ధిలోకి తీసుకురావలసిన అవసరం ఉందన్నారు. యూనివర్సిటీ డీన్ డాక్టర్ ఎం.కమలకుమారి కన్వీనర్ గాను, పీఆర్వో పి.ఆనంద్ కో కన్వీనర్‌గా వ్యవహరించారు. ఈ వెబినార్‌లో ఉభయ గోదావరి జిల్లాల డీఈఓలు సీవి రేణుక, ఎస్.అబ్రహం, ఈసీ మెంబర్లు డాక్టర్ కెఎస్ రమేష్, డాక్టర్ బి.జగన్‌మోహన్‌రెడ్డి, డాక్టర్ అశోక్, డాక్టర్ సుజాత, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు డాక్టర్ ఆర్.డేవిడ్‌కుమార్, సిస్టర్ డి.మరియ, డి.మెల్లో, మీనాక్షి కోళ్ల, ఎస్.ప్రభాకర్ తదితరులు పాల్గన్నారు.

సాక్షి Thu, 09 July 2020
https://epaper.sakshi.com/c/53322032

# నాణ్యమైన విద్యతోనే విజ్ఞానవంతమైన రాష్ట్రం

## ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య హేమచంద్రారెడ్డి

**నన్నయ విశ్వవిద్యాలయం:** నాణ్యమైన విద్యతోనే విజ్ఞానవంతమైన ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందని ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె. హేమ చంద్రారెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్ జయంతిని పురస్కరించుకుని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో బుధవారం 'ఇంపాక్ట్ ఆఫ్ గవర్నమెంట్ ఇన్నోవేషన్ అండ్ పాత్ బ్రేకింగ్ పాలసీస్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్ ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై జాతీయ వెబినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశం నలుమూలల నుంచి సుమారు 1,774 మంది పాల్గొన్నారు. సీడీసీ డీన్ కమలకుమారి కన్వీనర్‌గా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో ఆచార్య హేమచంద్రారెడ్డి ఆన్‌లైన్ ద్వారా ముఖ్య ఉపన్యాసం చేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించిన విద్యాభివృద్ధిని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగిస్తున్నారని చెప్పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నైపుణ్యాభివృద్ధి వర్సిటీల ఏర్పాటు జరుగుతుందన్నారు. వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య బట్టు గంగారావు, ఎమ్మెల్సీ రాము సూర్యారావు, డాక్టర్ ఆర్. డేవిడ్‌కుమార్, సిస్టర్ డి. మెల్లో, తూర్పుగోదావరి డీఈవో ఎస్. అబ్రహం, పశ్చిమగోదావరి డీఈవో సీవీ రేణుక, కో కన్వీనర్ పీఆర్‌వో ఆనంద్, ఈసీ సభ్యులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యతో విజ్ఞానవంతమైన ఏపీ

## రాష్ట్ర ఉన్నత మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి

దివాన్‌చెరువు, జూలై 8: నాణ్యమైన విద్యతో విజ్ఞానవంతమైన ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి అన్నారు. వైఎస్సార్ 71వ జయంతిని పురస్కరించుకుని 'ఇంపాక్ట్ ఆఫ్ గవర్నమెంట్స్ ఇన్నోవేషన్ పాత్ బ్రేకింగ్ పాలసీస్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్ ఆంధ్రప్రదేశ్ అంశంపై బుధవారం జాతీయ వెబినార్ నిర్వహించారు. డీన్ ఎం.కమలకుమారి కన్వీనర్‌గా వ్యవహరించిన కార్యక్రమంలో యాప్సీ చైర్మన్ హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రారంభించిన విద్యాభివృద్ధిని జగన్ మరింత అభివృద్ధి దిశగా కొనసాగిస్తున్నారన్నారు. వినూత్నమైన మార్పులతో విద్యా వ్యవస్థలో నూతన ఆవిష్కరణలు తీసుకురాబోతున్నామన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నైపుణ్యాభివృద్ధి విశ్వవిద్యాలయాలను ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోందన్నారు. నన్నయ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు మాట్లాడుతూ వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పేద విద్యార్థులకు వరమన్నారు. వెబినార్‌లో రిజిస్ట్రార్ ఆచార్య టి.గంగారావు, ఎమ్మెల్సీ రాము సూర్యారావు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల డీఈవోలు ఎస్.అబ్రహం, సీవీ రేణుక, సహ కన్వీనరు పి.ఆనంద్, ఈసీ సభ్యులు కేఎస్ రమేష్ టి.జగన్మోహన్‌రెడ్డి, అశోక్, సుజాత పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 09 July 2020
https://epaper.andhrajyothy.com/c/53334504

**"ఇంపాక్ట్ ఆఫ్ గవర్నమెంట్'స్ ఇన్నోవేషన్ అండ్ పాత్ బ్రేకింగ్ పాలసీస్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్ ఆంధ్రప్రదేశ్" నేషనల్ వెబినార్ కు సహకరించిన అందరికి ధన్యవాదలు.**

**పువ్వల ఆనంద్, పి.ఆర్.ఓ**
**కో.ఆర్డినేటర్ – మీడియా సెల్**
**ఆదికవి నన్నయ యూనివర్సిటీ**
**9701293231, 709 300 9120**
**pro@aknu.edu.in, anandanurpro@gmail.com,**